## పరిశుద్ధాత్మ దేవుడు లింగబేధాన్నిబట్టి వరాలిస్తాడా?

Key Term
**χάρισ**
*charis* = grace; *charismata* = graces

**లేదు!** లోకసంబంధమైన మనస్సు కలిగిన ప్రజలు ఇతరులకు నాయకత్వము యిచ్చు విషయములో వారియొక్క తలాంతులను జ్ఞానమును పైరూపాన్ని చూస్తారు. అయితే దేవుడు బాహ్యరూపమునుగాక అంతరంగాన్ని చూస్తాడు. మనుష్యులు వ్యక్తియొక్క వయస్సును, సామర్ధ్యమును, ప్రజాదరణను, అధికారమును, బ్యాంక్ఖాతాను చూస్తారు.. అయితే ప్రభువు వ్యక్తియొక్క గుణలక్షణాలను చూస్తాడు.



**1సమూయేలు 16:7 సెలవిస్తున్నది:**
"అయితే యెహూవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను - అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహూవా లక్ష్యపెట్టడు. నేను అతనిని త్రోసివేసియున్నాను. మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహూవా హృదయమును లక్ష్యపెట్టును"

**పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు. ఆయన ఏర్పరచుకునేవాడుగా, వరాలిచ్చువాడుగా వున్నాడు.**
ఆత్మ సంబంధమైన వరాలను ఎవరిస్తారు అని మనము కలవరపడాల్సిన పనిలేదు. ఒకవ్యక్తికి ఆత్మవరముంటే అది దేవునిద్వారా అనుగ్రహింపబడినదని అర్ధము. దేవుడు తన సంఘాన్ని కట్టుటకును, ప్రపంచవ్యాప్తముగా వున్న తన పరిచర్యను ముగించుటకును ఏఏ విశ్వాసికి ఏఏ కృపావరము అవసరమో అనేది ఆయనే నిర్ణయిస్తాడు. దేవుడు తన కృపావరములను అర్హులైనవారిని గుర్తించి అనుగ్రహిస్తాడు.

**కృపావరములను గూర్చిన పట్టిక: అవి పనిచేయుతీరు మరియు ప్రజలు**
ఆత్మవరములను గూర్చిన కొన్ని పట్టికలను నూతననిబంధన తెలియచేస్తున్నది. రోమాపత్రిక 12వ అధ్యాయంలో **ఏడు** రకాల వరాల పట్టిక వున్నది. కొరంథీయులకు వ్రాస్తిన మొదటిపత్రిక 12వ అధ్యాయంలో **పదకొండు,** పేతురువ్రాసిన మొదటిపత్రిక నాల్గవ అధ్యాయంలో **రెండు** పేర్కొనబడినవి. ఈ పట్టికలలో చెప్పబడిన కృపావరాలు సహజసిద్ధమైన మానవ సామర్ధ్యముతో కాక పరిశుద్ధాత్మ ద్వారా ఒక ప్రత్యేక విధానములో వాడబడేవిగా వున్నాయి. ఆధ్యాత్మిక సామర్ధ్యాన్ని కలిగించే కార్యాలను గూర్చిన మరొ పట్టిక (ఎఫెసీ. 4:11-12)లో కనబడుతుంది. వీరు సంఘానికి వరాలుగా